## ఎల్బీ నగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

### సీఎం చేతుల మీదుగా బీ ఫారం అందుకున్న సుధీర్‌రెడ్డి



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఆర్ఎస్ పార్టీ బీ ఫారాన్ని అందుకుంటున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి , ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ

ఎల్బీనగర్, అక్టోబర్ 18: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని, ఘన విజయం సాధించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి సీఎం కేసీఆర్ సూచించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పార్టీ బీ ఫారాన్ని, రూ.40 లక్షల నగదును ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పనిచేసి భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఖచ్చితంగా గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజల్లో పార్టీకి మంచి స్పందన లభిస్తున్నదని పేర్కొన్నారు. ఎల్బీనగర్‌లో ఘన విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ, కుంట్లూరు వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీ ఫామ్ అందుకున్న బండారి



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి బీ ఫామ్ అందజేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

కాప్రా, అక్టోబర్ 18: రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బీ ఫామ్ అందుకున్నారు. బుధవారం ప్రగతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి బీ ఫామ్ అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందిస్తాం

### ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికింటి శ్రీధర్

మల్కాజిగిరి, అక్టోబర్ 18: బీఆర్ఎస్ పార్టీకి అఖండ విజయం చేకూరుస్తామని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. సోమాజిగూడలోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మొద్దని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోని ప్రజల వద్దకు తీసుకు వెళితే మంచి స్పందిన వచ్చిందన్నారు. రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి పీసీసీ మాజీ కార్యదర్శి

### సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక



జితేందర్ రెడ్డికి పార్టీ కండువాను కప్పుతున్న సీఎం కేసీఆర్

ఉప్పల్, అక్టోబర్ 18: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన (ఉప్పల్ వాసి) పీసీసీ మాజీ కార్యదర్శి పూడూరి జితేందర్‌రెడ్డి (పీజేఆర్) బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గుండ్ల పోచంపల్లిలో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం, ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.





## మన బాపు కేసీఆర్

ప్రముఖ పాటల రచయిత, గాయకుడు మాట్ల తిరుపతి రాసి సంగీతం సమకూర్చి పాడిన పాట 'మన బాపు కేసీఆర్' ఆడియో విజ్వల్ సీడీని బుధవారం ప్రగతి భవన్‌లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. కాగా, 'మన బాపు కేసీఆర్' పాటను అద్భుతంగా తీర్చిదిద్దిన మాట్ల తిరుపతిని మంత్రి హరీశ్ రావు, ఎంపీ సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, తదితరులు అభినందించారు.

## ఓపెన్ వర్సిటీలో బతుకమ్మ వేడుక




డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బతుకమ్మ వేడుకలను ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.కే.సీతారామరావు

బంజారాహిల్స్, అక్టోబర్ 18: జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.కె.సీతా రామారావు ఈ వేడుకలను ప్రారంభించి అనంతరం, మహిళా అధ్యాపకులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత దేశ విదేశాలకు బతుకమ్మ వేడుకలు విస్తరించాయని ప్రొ.సీతా రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో డా. మేరీ సునంద, డా. రజిని, డా. రాణీ రజిత. డా. మాధురి. మంజుల, సులోచన, కామాక్షితో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు మహేశ్వర్ గౌడ్, శర్మ తదితరులు పాల్గొన్నారు.



అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం జరిగిన బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు



మాసబ్ ట్యాంక్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూ ఆర్ట్ గ్యాలరీలో ప్రింట్ మేకింగ్, పెయింటింగ్, శిల్ప విభాగాలకు చెందిన కళాకారులు అద్భుత సృజనను చేశారు. వారి సృజనకు సైలెంట్ వాయిసెస్ ప్రివ్యూ గ్రూప్ షోగా పెట్టి బుధవారం నిర్వహించారు. ఈ ప్రదర్శన మూడు రోజుల పాటు కొనసాగుతుంది. - సుల్తాన్ బజార్, అక్టోబర్ 18



ఖైరతాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ ఉత్సవం

- సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)


నమస్తే తెలంగాణ
Telangana Today
సమర్పించు
దసరా షాపింగ్ బొనాంజా
పదవ డ్రా
MARUTI SUZUKI ARENA
VARUN MOTORS
వరుణ్ మోటార్స్
బేగంపేట్, హైదరాబాద్‌లో
ఈ రోజు 19-10-2023
సా. 5.00 గం.లకు

నమస్తే తెలంగాణ
Telangana Today
సమర్పించు
దసరా షాపింగ్ బొనాంజా
తొమ్మిదవ డ్రా విజేతలు

| S No. | Gift | Winner Name | Coupon No. |
|---|---|---|---|
| 1 | 32" టెలివిజన్ | పి.ఎన్.సంతోష్ కుమార్ | 91205 |
| 2 | మొబైల్ | అదీబా | 106993 |
| 3 | మైక్రో ఓవెన్ | శ్రీనివాస్ | 90654 |
| 4 | గిఫ్ట్ వోచర్ | జే.ఎన్. రెడ్డి | 106415 |
| 5 | గిఫ్ట్ వోచర్ | చైత్ర | 89575 |